# పేదల సొంతింటి కల సాకారం చేస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**భద్రాచలం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరడానికి ప్రతి ఒక్క బహు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా 117 ఉన్న ఇండ్లను ఏడు కోట్ల 36 లక్షల 50 వేల రూపాయలతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయకతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులకు అందించిన ఇండ్లకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి అందించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని, గత పది సంవత్సరాల కాలంలో ఇల్లు కట్టించిన అసంపూర్తిగా వదిలివేయడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చడానికి 1, 56 వేల ఇండ్లు అసంపూర్తిగా ఉండడంతో 96, ఇండ్లను పూర్తి చేసి అందించడం జరిగిందని, ఇంకా కొన్ని ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రతి పేద వాళ్లకు న్యాయం చేయడానికి మా ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,5000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 387 కోట్ల రూపాయలు శాంక్షన్ చేశారని, ఉగాది లోపు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. మిగిలిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి 20 లక్షల ఇండ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, దశలవారీగా అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ప్రతి నిరుపేద గిరిజన కుటుంబానికి తప్పనిసరిగా పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని, శ్రీ సీతారామ చంద్రుడు ఆశీస్సులతో తప్పనిసరిగా ఈ నియోజకవర్గానికి అభివృద్ధి దిశగా తీసుకుపోతామని అన్నారు.


# భద్రాచలం పరిశుభ్రంగా ఉండాలి

- కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ప్రారంభం
- పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్





**భద్రాచలం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడ వేయకుండా డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి వాటి ద్వారా ఇటికలు తయారు చేయడం వలన గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మానుభూతుల చెరువు దగ్గర కోటి 40 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్త సేకరణకు సంబంధించిన పరికరాలు మరియు చెత్తను గ్రైండింగ్ చేసే మిషన్ ను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని అన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ అధికారులు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డుల్లో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది అధికారులు పరిశీలిస్తూ ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి భక్తులకు మరియు ప్రజలకు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, చెత్త తో పాటు వార్డులలోని డ్రైనేజీలలోని పుడికను కూడా తొలగిస్తూ ఉండాలని, డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త ప్రతిరోజు రీసైకిలింగ్ చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన మిగిలి పోయిన పనులు ఏమైనా ఉంటే పూర్తి చేయాలని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.



నవభూమి
జిల్లా అనుబంధం
24 మార్చి ,2025 సోమవారం పేజీలు:7
www.epaper.navabhoomi.in




# శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి

- 3 రోజుల్లో మాడవీధులకు సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తాం
- శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాడవీధుల విస్తరణ పనులకు ప్రారంభోత్సవం
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



**భద్రాచలం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** ఏప్రిల్ 6, 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి, మహా పట్టాభిషేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు మరియు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండ వేడి అధికంగా ఉన్నందువలన భక్తులకు శ్రీరామనవమి పందిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు మరియు మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అందించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు మరియు అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదేశించారు. ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవో దామోదర్ రావు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



**జూలూరుపాడు,మార్చి 23 (నవభూమి ప్రతినిధి)–:**భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో వీరోచితంగా పోరాడి నూనూగు మీసాల నూతన యవ్వనంలో ఉరి కొయ్యనే ఉయ్యాల గా భావించి ప్రాణ త్యాగం చేసిన వీరుడు షహీద్ భగత్ సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు నాగుల్ మీరా కొనియాడారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయనతో పాటు ఉరి తీయ బడ్డ రాజ్ గురు,సుఖ్ దేవ్ లను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత వారి ముగ్గురిని ఆదర్శంగా తీసుకొని వారి పోరాట స్ఫూర్తి తో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమర శీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు పగడాల అఖిల్,షేక్ చాంద్ పాషా,షేక్ బోలే మియా,పసుపులేటి పవన్, చల్లగుండ్ల సతీష్ , జాలాది అవినాష్,చింటూ,కొండ సాయి,కరీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో టోర్నమెంటు నిర్వహించుకోవాలి

**మాజీ ఎంపీపీ ఆర్ఎం వరలక్ష్మి**



**ఏన్కూరు, నవభూమి, మార్చి 23:** యువకులంతా క్రికెట్ టోర్నమెంటును ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మాజీ ఎంపీపీ ఆర్ఎం వరలక్ష్మి కోరారు. కొమరం భీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలనీ నాచారంలో జరుగుతున్న ఐదు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువకులంతా చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆమె సూచించారు. చుట్టుపక్కల మండలం నుంచి క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. గెలుపు ఓటములకు సంబంధం లేకుండా క్రీడాకారులంతా ఆటల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రీడాకారులంతా ఐకమత్యంతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆరం రామయ్య, వర్షా లక్ష్మణ్, బొల్లి గోపాలరావు,మాజీ సర్పంచ్ వర్ష రాంబాబు, బండ వెంకటేశ్వర్లు, గడిగ రత్తయ్య, గడ్డం వెంకులు, సున్నం నరసింహారావు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి రవి కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి, మార్చి 23:** తిరుమలగిరి రవి కాలనీ ఫేస్ –2 ను అభివృద్ధి చేయాలనీ కోరుతు ఆదివారం కంటోన్మెంట్ బోర్డు ఏడో వార్డ్ మాజీ సభ్యుడు ప్యారా సాని శ్యామ్ కుమార్ గారి అద్వర్యం లో కాలనీ కమిటీ సభ్యులు కంటోన్మెంట్ బోర్డు సివిల్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ ను బోయిన్ పల్లి లోని ఆమె నివాసం లో కలిసి విన్నవించారు... సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.. ఆమె ను కలిసిన వారిలో రవి కాలనీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ రావు. కోశాధికారి శ్యామ్ కుమార్.. ఈ సి మెంబర్ చిన్న కృష్ణ లు ఉన్నారు

# మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టులు

■ **ఖండించిన ఏఐటియుసి నేత నిమ్మటూరి**

**సత్తుపల్లి, నవభూమి, మార్చి 23 :** మధ్యాహ్న భోజన వర్కర్ల చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నీరు కార్చేందుకు పోలీసులు ముందస్తుగా అరెస్టులకు తెగబడుతున్నారని ఏ ఐ టి యు సి నేత, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ అన్నారు. ఈ సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ వారితో ముందస్తుగా అరెస్టులు చేయించడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ను కాల రాయటం తెలంగాణలో అధికార పక్షాలకు అలవాటుగా మారిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదే విధానం అనుసరించడం వలన ఇంటికి పంపారన్నారు. ఆనాడు ఈ విధానాలను ఖండించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటిని కొనసాగించడం పార్టీలు మారినా పాలకవర్గాల విధానాలు ఒకటేనని పీడిత ప్రజలు గుర్తించేలా చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఆనాటి హామీల అమలు కోసమే చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టామన్నారు. మార్చి 26న నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి ఆదివారం నుంచి అడ్డంకులు సృష్టించటాన్ని రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికే గత 14 నెలలుగా కోడిగుడ్ల బిల్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 9, 10 తరగతిల మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయన్నారు. 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం బిల్లులు పెండింగ్లో



ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయాల న్నారు. రాగిజావ పిల్లలకు తయారుచేసి పెట్టినందుకు పిల్లవాడికి ఒక్క ఒక్కంటికి గ్యాస్ బిల్లు రెండు రూపాయలు ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 12 నెలల కాలానికి వేతనం ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ,పిఎఫ్, సౌకర్యం కల్పించాలన్నారు. వంట చేసే సందర్భాల్లో ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బీమా వర్తించాలని కోరారు. అలాగే ప్రతి స్కూలుకి వంట పాత్రలు, గ్యాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సత్తుపల్లి మండల అధ్యక్షులు తెలగారపు రామారావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు కొత్తపల్లి జరీనా, ధరావత్ శ్రీలక్ష్మి, తెలగారపు కనకదుర్గ, నిమ్మటూరి కృష్ణవేణి, గుంటూరు విజయలక్ష్మి, కృష్ణమ్మ, కంటెపూడిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ టౌన్ మార్చి 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం– జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుం డే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అదేవిధంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి అభిషేకము లు నిర్వహించారు. మరియు అన్నప్రా శనలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం సిబ్బంది, పర్యవేక్షించారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు. ఈనెల 28 న ఆలయంలో రుద్ర హోమం మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 28న శుక్రవారం రుద్ర హోమం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం1:00 గంటల వరకు స్వామి వారి కళ్యాణం ఆలయ ఆవరణంలో యాగశాల లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ రుద్ర హోమం లో పాల్గొను భక్తులు ముందుగా రూ1,516 రుసుము చెల్లించి గోత్ర నామములు నమోదు చేసుకొని హోమంలో పాల్గొనాలని అన్నారు. పాల్గొనే దంపతుల కు శేష వస్త్ర ప్రసాదము అందచేయనున్నారు. ప్రత్యక్షంగా పాల్గొనలేని భక్తుల పే ర సంకల్పం చేసి హోమం నిర్వహించనున్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీకుమారి తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 6303408458 వారిని సంప్రదించగలరు.

# పిల్లల మొబైల్ వినియోగాన్ని తల్లిదండ్రులు గమనించాలి



**ఏనుకూరు, నవ భూమి, మార్చి 23:** పిల్లల మొబైల్ వినియోగాన్ని తల్లిదండ్రులు తప్పక గమనించాలని ఎస్ఐ రఫీ తెలిపారు. ఏనుకూరులో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్స్ వంటి వ్యసనాల నుంచి దూరంగా ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ వ్యసనాలు సరదాగా మొదలై, క్రమంగా అప్పుల ఊబిలోకి దారితీసి, ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవచ్చని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ వినియోగాన్ని గమనించాలని, అవసరానికి మించిన డబ్బులు ఇవ్వకూడదని సలహా ఇచ్చారు. బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, మొబైల్ ఫోన్లలో బెట్టింగ్ యాప్స్ ఉన్నట్లు తేలితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రఫీ స్పష్టం చేశారు. ఇటువంటి కార్యకలాపాల గురించి సమాచారం అందించాలని, డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. యువతను ఈ వ్యసనాల నుంచి కాపాడేందుకు తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వీటికి దూరంగా ఉండేలా చూడాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

## పాపకొల్లు శివాలయానికి బండ్ల రఘు దంపతుల వితరణ

### అభివృద్ధి పనుల కోసం లక్ష ఇరవై వేలు అందజేత



**జూలూరుపాడు,మార్చి 23 (నవభూమి ప్రతినిధి) :-**మండల పరిధిలోని పాపకొల్లు గ్రామ ప్రజల కొంగు బంగారమై విలసిల్లుతున్న ఉమా సోమలింగేశ్వర స్వామి దేవాలయానికి శతాబ్దాల చరిత్ర కలిగి ఉంది. పూర్వం కాకతీయ రాజులు నిర్మించిన దేవాలయం లో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నేటికీ నిత్యం పూజలు నిర్వహిస్తున్నారు. జీర్ణావస్థకు చేరుకున్న దేవాలయ మరమ్మత్తుల నిమిత్తం భారీ వితరణ అందించి దైవ ఆశీస్సులు కోసం పెద్ద మనస్సు చాటుకున్న సంఘటన పాపకొల్లు గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన దివంగత పోలీస్ కానిస్టేబుల్ బండ్ల తాత రావు,చిట్టెమ్మ దంపతుల మూడవ కుమారుడు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న బండ్ల వెంకట రామ రఘు తన సతీమణి శ్రీదేవి తో కలసి లక్ష ఇరవై వేల రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి,మరమ్మతుల కోసం ఆదివారం దేవాలయ బాధ్యులు డాక్టర్ సున్నం శ్రీనివాసచారి కి నగదు అందించారు.దాతృత్వాన్ని చాటిన రఘు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు ప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రఘు సోదరుడు బండ్ల మధుసూదన్ రావు,మాజీ ఉప సర్పంచ్ నిమ్మటూరి కనకయ్య తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారె సతీమణి





**అన్నపురెడ్డిపల్లి మార్చి 23 నవభూమి:** మండల పరిధిలో బుచ్చన్నగూడెం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభిమాని కోండ్రు రత్నంబాబు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సతిమణి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్స వెంకటేశ్వరావు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మల్లెల నరసింహారావు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యుదు తాటి మల్లేష్, నాగేశ్వరావు, లాక్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం రగులుతున్న అళ్ళపల్లి

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో బహిరంగ విచారణ
- పాల్గొన్న న్యూడెమోక్రసీ, గిరిజన సంఘాలు, బిజెపి, గ్రామ పెద్దలు
- రోడ్డు తీయాల్సిందే ఆక్రమణ నుండి కాపాడుకుంటాం
- ఏకగ్రీవ తీర్మానం చేసిన అఖిలపక్ష నాయకులు
- ఐదు రోజుల గడువు ప్రకటించిన అఖిలపక్షం
- ఆక్రమణదారుడు రోడ్డు వదిలేయకపోతే ఊరుకునేదే లేదు
- జిల్లా మండల అధికారులు స్పందించకపోతే జరగబోయే పరిణామాలకు వాళ్లే బాధ్యత వహించాలి

**గుండాల మార్చి 24 నవభూమి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో ప్రధాన కూడలి రోడ్డు ఆక్రమణ నుంచి కాపాడుకుందాం అని సోషల్ వర్కర్ సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ పిలుపుమేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ బహిరంగ విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గిరిజన సంఘాలు, గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల వారు పాల్గొని ఏకగ్రీవంగా వందేళ్ల నుంచి రోడ్డు ఉందని తీర్మానం చేయడం జరిగింది. పట్టాలు ఉన్న ఇతర ఏ అధికారాలు ఉన్న భూముల కొనుగోలు అప్పుడే అన్ని పరిశీలించుకుని కొనుక్కోవాలని, రోడ్డును ఆక్రమణ చేయడం, సిసి రోడ్డును పలగొట్టడం అన్యాయమని ఏకపక్షంగా విమర్శించారు. ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న రోడ్డును తక్షణమే ఆక్రమణ మట్టిని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. సదరు ఆక్రమణ దారుడి నిర్ణయం మేరకే ప్రజలతో చర్చ ఏర్పాటు చేయగా తాను రాకుండా ప్రజలందరికీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఎలాంటి స్పందన లేకపోవడం సరైన పద్ధతి కాదని అందరూ పేర్కొన్నారు. ఆక్రమణదారుడి షెడ్డులో ఉన్న దుకాణదారున్ని అన్ని రకాల మెటీరియల్ ఐదు రోజుల్లో తొలగించాలని ఆ తదనంతరం మట్టిని ప్రజల సమక్షంలో పక్కకు నెట్టు వేయడం జరుగుతుందని తీర్మానించి సదరు వ్యక్తికి తెలియజేయడం జరిగింది. ఐదు రోజులలో ఆక్రమణ నుంచి ఆక్రమణదారుడు పక్కకు వెళ్లకపోతే గ్రామ పెద్దలు రాజకీయపక్షాల నిర్ణయం మేరకు కఠిన చర్యలతో పాటు రోడ్డును స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసం శ్రీకాంత్, వాసం రామకృష్ణ, మాజీ ఎంపీపీ మూతి సత్యం, డాక్టర్ శ్రీను, నారెడ్ల వెంకన్న, తెలగాని శ్రీనివాస్, బుర్ర వెంకన్న, వెంకటేష్, మహమ్మద్ ఖయ్యూం, వ్యాసారపు వెంకన్న, పరిశిక రవి, పూణేమ్ రంగయ్య, చింత నరసింహారావు, వజ్రం, పెద్ద ఎత్తున యువకులు నాయకులు పాల్గొని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి







**భద్రాచలం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** అంతరించిపోతున్న ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు ఖండంతరాలకు తెలిసే విధంగా ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు ఐటీడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో చిత్రీకరించిన గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను మ్యూజియం బయట ఉన్న పాతకాలపు ఇండ్లను సెల్ఫీ పాయింటును మరియు పాతకాలపు ఆభరణాలను కల్చర్ కు సంబంధించిన ప్రతి వస్తువును ఆయన తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మ్యూజియంను సందర్శించగానే నా చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తున్నాయని, పాతకాలపు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కట్టుబొట్టు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కళ్లకు కట్టినట్లు ప్రతీది పెయింటింగ్ రూపంలో చిత్రీకరణ రూపంలో సహజంగా అమర్చడం చాలా బాగుందని, మ్యూజియంలోని అన్ని పెయింటింగ్ చిత్రాలు సహజంగా ఉన్నట్లు చిత్రీకరించడం పాత తరం గిరిజనుల సంస్కృతికి అద్దం పట్టినట్లు ఉందని, నేటితరం గిరిజన యువతి యువకులు గిరిజనులకు సంబంధించిన ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా అవగాహన కల్పించుకొని ఆచరించేలా మ్యూజియంలో సర్వసుందరంగా తీర్చిదిద్దారని, చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడా ప్రాంగణం యువకులకు బాక్స్ క్రికెట్, సరదాగా బోటింగ్ చేయడానికి చెరువును నిర్మించడం కూడా మ్యూజియానికి అందం చేకూరిందని, ఇంత అందంగా మ్యూజియంలో ముస్తాబు చేసిన అధికారులను అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. తప్పనిసరిగా శ్రీరామనవమి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యుల చేత ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తామని అన్నారు. అనంతరం మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లు ఆయన సెల్ఫీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈవో నాగలక్ష్మి, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఐటీడీఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**కారేపల్లి,నవభూమి,మార్చి23:** రంజాన్ పండగ పురస్కరించుకొని ముస్లిం నిరుపేదలకు పండుగ నిత్యావసర వస్తువుల సామాగ్రిని బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఆదివారం పంపిణీ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలో గల గౌసుద్దీన్ నివాసంలో సుమారు 152 పేద ముస్లిం కుటుంబాలకు విశ్రాంత ఉపాధ్యాయుడు, ముస్లిం పెద్ద మహమ్మద్ బాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు సాహెబ్ మాట్లాడుతూ..మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమన్నారు.ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకమని వివరించారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ వార్డు సభ్యులు చాంద్ మియా, ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, ఖలిలుల్లా ఖాన్, సద్దాం, ఫిరోజ్, ముస్తఫా, మోసిన్, హజార్, అబ్దుల్ వాహెబ్, షేక్ ఆసిఫ్, తోహిన్ తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణమూర్తికి డాక్టరేట్ గౌరవం





**కల్లూరు, నవభూమి, మార్చి 22:** మండల పరిధిలో వెన్నవల్లి గ్రామ నివాసి కావేటి రాధాకృష్ణమూర్తి అరుదైన గౌరవం డాక్టరేట్ ఆదివారం పాండిచ్చేరిలో యునైటెడ్ ఇంటర్నేషనల్ ఫీస్ యూనివర్సిటీ నుంచి లభించింది. తల్లిదండ్రుల మీద ఉన్న ప్రేమతో వారి పేరున సత్య నాగ సేవా సొసైటీ ఏర్పాటు చేసి తనవంతు సహాయంగా వస్త్ర దానం, అన్నదానం, ఆర్థిక సహాయం వంటి సేవలు అందించారు. దీనికి గుర్తింపుగా హ్యూమన్ రైట్స్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ చైర్పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి అతని సేవలు గుర్తించి పత్రికలలో మీడియాలలో వచ్చిన కథనాలు ద్వారా అతనికి ఏదో ఒక అచీవ్మెంట్ ఇస్తే అదే సంతోషంతో ఇంకా కొంతమంది నీ ఆదుకుంటాడు అనే సదుద్దేశంతో ఆమె ప్రమోట్ చేసి గోపి కన్నన్ రిజిస్టర్, జె ప్రభువు రాజేంద్రన్, డాక్టర్ గణేషన్, డాక్టర్ బి అంబిక నగ్రిత్, ప్రొఫెసర్ దొరై, డాక్టర్ డి లక్ష్మీకాంతం, డాక్టర్ ఎం కదిలివేర్, డాక్టర్ యూవీ రత్నం ఈరోజు తమిళనాడు రాష్ట్రంలో పాండిచ్చేరి ఆదివారం నా అతనికి బహుమతిగా డాక్టరేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌనిక, వకల దేవీ, ఆంజనేయులు, మురళీ మోహన్,రామాదేవీ, జ్యోతి, విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# భగత్ సింగ్ నేటి విద్యార్థి యువతరానికి ఆదర్శం కావాలి

- పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ





**ములకలపల్లి మార్చి 23 నవభూమి:** భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభ ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామాలలో ప్రగతిశీల యువజన సంఘం మండల కమిడి సభ్యులు తర్సం రమూర్తి.అధ్యక్షతన ఈ సభ నిర్వహించడం జరిగింది. ఈ వర్ధంతి సభలో ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ..దేశ స్వాతంత్రం కోసం,బ్రిటిష్ ముష్కరులు అమలు చేసిన అనిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్ రాజగురు,సుఖదేవులు నేటి విద్యార్థి, యువతరానికి ఆదర్శం కావాలని,భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల పోరాట స్ఫూర్తితో నూతన యువజన ఉద్యమాలు నిర్మించాలని మాట్లాడుతూ.. మానవ చరిత్ర పుటలు తిరగేస్తే చార్వాకులు,స్పార్టకస్ వంటి ఉజ్వల తారలు ఉన్నతమైన ప్రగతిశీల ప్రయోజనాల కోసం ప్రాణాలర్పించారని, ప్రపంచ స్థాయిలో చేగువేరా,ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో అమరులయ్యారని అదే కోవలో భారత ఉపఖండం లో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడినరని భగత్ సింగ్ తన సహచరులు కలలుగన్న సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం కోసం పోరాడుతున్న ఎందరికో గొప్ప స్ఫూర్తినిస్తుందని వారు అన్నారు. భారతదేశన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజవాదానికి, పెట్టుబడిదారు వ్యవస్థకు, మతోన్మాదం, కులతత్వాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి, యువతరం, ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని దేశంలో మోడీ ప్రభుత్వం కుహానా దేశభక్తిని బట్టబయలు చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అమెరికాలో నివసిస్తున్న భారత ప్రజలపై అనుసరించే దుశ్చర్యలకు వ్యతిరేకంగా యువతరం పోరాడాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, రైతు సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు నూపా సరోజిని, రైతు సంఘం మండల నాయకులు పుప్పాల నాగేశ్వరరావు, మడకం రాజులు, కీసరి కాంతారావు గ్రామ నాయకులు చుక్క వెంకన్న, పోతుగంటి లక్ష్మయ్య, ఊటుకూరు జోగానందం, మడకం రాజు, కోటోజి ఆదిలక్ష్మి,కడారి మంగమ్మ మరియు అరుణోదయ కళాకారులు వెలకం వెంకటేష్ సోయం రాము, సోయం ఇందు, స్వయం సురేష్, అడమయ్య, రాములమ్మ, లేఖన, రేణుకా, దీపిక, కావేరి, శారద మరియు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉరికొయ్యలను ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్

- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌కు నివాళులు
- నేటి మతోన్మాదులను తరిమేందుకు ఇంటికో భగత్ సింగ్ కదలి రావాలి
- అట్టహాసంగా సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ సందేశ్ యాత్ర
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్





**భద్రాచలం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** భరతమాత బానిస సంకెళ్లు తెంచేందుకు 23 ఏంట్లకే ఉరికొయ్యలను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, లు భారతీయుల గుండెల్లో ఉత్తేజాన్ని నింపి స్వతంత్ర పోరాటాన్ని బలోపేతం చేశారని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. ఆదివారం షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా సిపిఐఎం ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించిన సందేశ్ యాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏజే రమేష్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ రాజు గురు సుక్కు దేవ వంటి ఎంతోమంది వీరులు యువకులు తమ ప్రాణాలను బలిదానం చేశారని గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను లెక్కచేయకుండా భరతమాత బానిస సంకెళ్లు తెంచేందుకు ఉరికొయ్యలను ముద్దాడిన యువకిశోరాలను నేటి పాలకులు విస్మరిస్తున్నారని ఆరోపించారు. జనియల్ వాల బాగ్ లో జరిగిన దురగాంతం తోచరించిపోయిన భగత్ సింగ్ విప్లవ బాట పట్టారని అన్నారు. తమ సిద్ధాంతాలు తమ ఆలోచనలు ప్రపంచానికి తెలియాలన్న లక్ష్యంతోనే పార్లమెంటులో పొగ బాబులు విసిరి తమ ఆలోచనలను కరపత్రం రూపంలో పంచారని ఆ కేసులో ఉరిశిక్ష విధించినప్పటికీ ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధమయ్యారే తప్ప బ్రిటిష్ వారి వద్ద క్షమాభిక్ష కోరలేదని రమేష్ స్పష్టం చేశారు. దేశంలో మోతి అధికారం చేపట్టాక రోజురోజుకి పెరిగిపోతున్న మతోన్మాదాన్ని తరిమికొట్టేందుకు ఇంటికో భగత్ సింగ్ కదలి రావాలని ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఒకే దేశం ఒకే ఎన్నికతో పాటు ఒకే మతం ఉండాలని బిజెపి సూచిస్తుందని బిజెపి ఆర్ఎస్ఎస్ మత విద్వేష ఉచ్చులు యువత పడవద్దని ఏజే రమేష్ కోరారు. డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ వంటి వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు యువతను సవీకరించి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మతోన్మాదుల చేతి నుండి దేశాన్ని రక్షించడమే భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ వంటి మహనీయులకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఏజే రమేష్ స్పష్టం చేశారు. అనంతరం బ్రిడ్జి సెంటర్ నుండి డీజే విప్లవ గీతాలతో భగత్సింగ్ సందేశ యాత్ర పట్టణ పురవీధుల్లో పర్యటించి పాత మార్కెట్లో గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ధనకొండ రాఘవయ్య అజయ్ కుమార్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు దారిశెట్టి సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవి నాయకులు భూపేంద్ర తోపాటు పార్టీ కార్యకర్తలు యువజన విద్యార్థి సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సమగ్ర అభివృద్ధే ధ్యేయం

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చి 23:** రూ.3 కోట్ల 49 లక్షల 80 వేల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆదివారం శంకుస్థాపన చేశారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీసాయి నగర్, డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలలో రూ.1 కోటి 26 లక్షల 80 వేల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసిఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.

# రాజేశ్వరశర్మకు దైవజ్ఞ రత్న అవార్డు



**ఎర్రుపాలెం,నవభూమి, మార్చి 23:** మండల పరిధిలోని మీనవోలు గ్రామానికి చెందిన మధిర పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితులు భట్లపెను మర్తి రాజేశ్వరశర్మ దైవజ్ఞ రత్న అవార్డు శనివారం అందుకున్నారని మీనవోలు శ్రీ భాస్కర స్కూల్ కరస్పాండెంట్ బి సూర్య నారాయణ తెలిపారు.గత 15 సంవత్స రాల నుండి వాస్తు,జ్యోతిష్య అధ్యయనం పై అందిస్తున్న సేవలకుగానుఈ అవార్డు కు ఎంపిక చేశారు.విజయవాడ విశ్వ జ్యోతిష్య విజ్ఞానసంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జ్యోతిర్మిత్ర -ఉగాది పురస్కార లలో భాగంగా ఆదివారం దైవజ్ఞరత్న అవార్డుతోపాటు పండిత పురస్కారాలు, సువర్ణ కంకణాలు ప్రముఖ పండితుల ఆధ్వర్యంలో అందజేశారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో బానోతు విజయలక్ష్మి భేటీ



**కొత్తగూడెం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు జిల్లా రాజకీయ పరిస్థితుల పై చర్చించారు.బిజెపి మహిళలకు మంచి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

# ముస్లిం మైనారిటీ జేఏసీ కమిటీ ఎన్నిక



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 23:** ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీని కలుపుకొని ముస్లిం మైనారిటీ (జేఏసీ) జాయింట్ యాక్షన్ కమిటీని ఆదివారం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ గౌస్ పాషా, కార్యదర్శిగా షేక్ హుస్సేన్, కోశాధికారిగా షేక్ ఖాసిం, గౌరవ అధ్యక్షులుగా మోసిన్, గౌరవ సలహాదారుగా జబ్బర్, సహాయ కార్యదర్శిగా మదర్, ఉపాధ్యక్షులుగా రషీద్, షేక్ గౌస్, అబ్దుల్ రహీం, ఇసాక్, అబుబకర్, జాఫర్ నియమితులయ్యారు. ఇందులో భాగంగా నూతన కమిటీ సభ్యులను శాలువతో సత్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు సయ్యద్ సాదిక్ అలీ, నజీరుద్దీన్, జావిద్, సుభాని, ఇతర జేఏసీ గ్రామాల ముస్లిం మైనారిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వర్సిటీకి పేరు మార్పు పునరాలోచన చేయాలి

- భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో జీవితాన్ని ధారపోసిన పొట్టి శ్రీరాములు

**మణుగూరు మార్చి 23 నవభూమి ప్రతినిధి:** తెలుగు వర్సిటీకి పేరు మార్పు పునరాలోచన చేయాలని, ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీయ వద్దని, తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం మణుగూరు మండల, పట్టణ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాసనసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ (సవరణ) బిల్లు-2025ను ప్రవేశపెట్టి అమోదించడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తొలగించొద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరికాదు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడని, ఆయన పేరు తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేరు మార్పుపై రాష్ట్ర సర్కారు పునరాలోచన చేయాలని కోరారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును మార్పును



ఖండిస్తున్నామని, ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే అర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు దశల వారి పోరాటాలకు సన్నద్ధం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బండారు నరసింహారావు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిట్టలూరి రమేష్ బాబు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్యామ్ చిట్టూరి శేషుబాబు సముద్రాల కృష్ణమూర్తి దోసపాటి ధర్మయ్య దింటకుర్తి బ్రహ్మయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ చిట్టూరి నాగరత్న మణి కొత్త ఇందుమతి కొత్తగుండ్ల రామచంద్రరావు కడవెండి విశ్వనాథ్ గుప్తా సాయి సుగ్గల ఇందుమతి మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# దళిత బాలికను మోసం చేసి గర్భవతిని చేశాడు..

- స్థానిక పోలీసులు న్యాయం చేయడం లేదని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకోబోయిన బాలిక, వెంటనే అప్రమత్తమై బాలికను కాపాడిన అన్న, పోలీసులు



**ఎర్రుపాలెం,నవభూమి,మార్చి 23 :** మైనర్ బాలికను మోసం చేసి గర్భవతిని చేసిన యువకునిపై చర్యలు తీసుకోవాలని భీమవరం (హరిజనవాడ) గ్రామస్తులు బాలికతో కలిసి ఆదివారం పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు.ఎస్సైకేసు నమోదు చేయకుండా తాశ్చార్యం చేస్తున్నాడని బాలిక





బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుటమధిర-విజయవాడ రోడ్డుపై బైఠాయించారు.పోలీసులు తనకు న్యాయం చేయడంలేదని బాలిక పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేసింది.వెంటనే అప్రమత్తమైన బాలిక అన్న,పోలీసులు వాటర్ ట్యాంకు పైకి ఎక్కి మైనర్ బాలిక ను కాపాడారు.మండల పరిధిలోని భీమవరం హరిజనవాడకు చెందిన 17 ఏళ్ల మైనర్ బాలిక అదే గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువకుడు తనను మోసం చేశాడని ఫిర్యాదు చేయటానికి వచ్చిన బాధితురాలి ఫిర్యాదు స్థానిక ఎస్ఐ తీసుకోకపోవడంతో గ్రామస్తులు నిరసన తెలిపారు.దీని వెనుక ఉన్నత స్థాయి వ్యక్తులు ఉండటంతో స్థానిక ఎస్సై కేసు నమోదు చేయడం లేదని బాధితురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.శనివారం బాధిత బాలికతో కలిసి గ్రామస్తులు ఖమ్మం సీపీ కి దీనిపై ఫిర్యాదు కూడా చేశారు.ఎర్రుపాలెం ఎస్సై తమ ఫిర్యాదు తీసుకోని యువకుడి పై కేసు నమోదు చేసి బాలికకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన పెద్ద ఎత్తున చేశారు.యువకుడిపై కేసు నమోదు చేస్తానని ఎస్ఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు




# స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ నేతలకు పిలుపు
- బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ కోసం నడుము కట్టింది డా. కోట నీలిమ

**హైదరాబాద్ 23 మార్చి (నవభూమి):** స్థానిక ఎన్నికలలో విజయం సాధించాలంటే ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నేటినుంచే పనిచేయాలని రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి డా. కోట నీలిమ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ దేశావ్యాప్తంగా పిలుపునిచ్చిన “జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్” కార్యక్రమం లో భాగంగా ఆదివారం గాంధీ భవన్లో సికింద్రాబాద్ పరిధి లోని ఐదు నియోజకవర్గాల నాయకుల సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి డివిజన్ లోనూ స్థానిక నాయకులు పాదయాత్ర చేపట్టాలన్నారు. పూర్తి సంవత్సరం ఈ కార్యక్రమం చేయాలన్నారు. జనవరి 26, 2026 వరకు నిరంతరాయంగా ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా డా. కోట నీలిమ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు.
రాజ్యాంగానికి బీజేపీ తూట్లు పొడుస్తోందని అదే రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పాటుపడుతున్నదని అన్నారు. అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి డివిజన్ లోనూ స్థానిక నాయకులు పాదయాత్ర చేపట్టాలన్నారు. పూర్తి సంవత్సరం ఈ కార్యక్రమం చేయాలన్నారు. జనవరి 26, 2026 వరకు నిరంతరాయంగా జరగాలన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి




**కొత్తగూడెం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి .పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# దానధర్మాలకు ప్రతీక రంజాన్

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి





**కొత్తగూడెం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఆయన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్మిక చింతనకు వెల్లివిరిసే ఆధ్యాత్మిక పరిమళాలు కఠిన నియమనిష్టలతో ఉపవాస దీక్షలు సామరస్యానికి దాతృత్వానికి దానధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం అన్నారు. ముస్లిం మైనార్టీ నాయకులు జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఖమర్, రంజాన్ అలీ, ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, షామీవుద్దిన్, సోషల్ ఆర్గనైజర్ ఎండి అన్వర్, సయ్యద్ పైజుద్దీన్, ఎండి ఫరీద్, బాబు జాని ఖాన్, హుస్సేన్, సయ్యద్ తాజుద్దీన్, యాకుబ్ ఖాద్రి, ఎండి హమీద్, ఎండి జమాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ ప్రాంగణంలో వాకర్స్‌కు నడక దారి చూపిస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కుషాయిగూడ, మార్చి 23,(నవభూమి న్యూస్):** ప్రభుత్వ రంగ సంస్థ ఈసీఐఎల్ ప్రాంగణంలో ఉదయం వేళల్లో వాకర్స్ నడక కోసం అనుమతించేలా చూస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని సైనిక్ పురి లోని నివాసంలో కలుసుకొని తమ నడకదారికి పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ సంస్థ సిఎండి అనురాగ్ కుమార్ తో మాట్లాడి అవసరమైతే మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి సమస్యను మరోసారి తీసుకెళ్లి కనకదారికి అనుమతి లభించేలా చూస్తానన్నారు.



# వ్యవసాయ మార్కెట్‌ను ఏర్పాటు చేయండి

■ గిరిజన రైతు సంఘాల నాయకులు డిమాండ్

**జూలూరుపాడు,మార్చి 23 (నవభూమి ప్రతినిధి)** మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలని గిరిజన రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలం లో అధిక శాతం మంది రైతులు వ్యవసాయం పై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారు. ప్రదానంగా వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి ని సాగుచేస్తున్నారు. జూలూరుపాడు కు పత్తి మార్కెట్ కు ప్రతిరోజూ వందలాది క్వింటాల కొద్దీ పత్తిని ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి విక్రయిస్తుంటారు.ప్రభుత్వ మార్కెట్ లేకపోవుట వలన ప్రయివేటు వ్యాపారులు మద్దతు ధర చెల్లించకుండా రక రకాల కొర్రీలు పెడుతూ రైతులను దగా చేస్తున్నారని అన్నారు. కోట్లాది రూపాయల వ్యాపారం ద్వారా లక్షలాది రూపాయలు ప్రభుత్వానికి సెస్సు రూపంలో వస్తుందని అన్నారు.రెండు దశాబ్దాలు గా ఏనుకూరు మార్కెట్ పరిధిలో ఉన్న ఉపమార్కెట్ ను ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ గా ఏర్పాటు



చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గిరిజన రైతు నాయకులు బానోత్ దర్మ,ఎల్ హెచ్ పి యస్ నాయకులు లకావత్ నాగేశ్వరావు,కేశవ్,గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధు,మండల అధ్యక్షులు భూక్యా రవి,శివ,ఆదివాసీ నాయకులు ఇర్పా రాకేష్,బొర్రా భాగ్య రాజు,ఉపేందర్ రావు,నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను పెంచుదాం - ఆరోగ్యాలను కాపాడుకుందాం

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

■ గ్రీన్ ప్రపంచాన్ని నిర్మిద్దాం: ప్రకృతికవి జయరాజు

■ మనం మారితే ప్రపంచం మారుతుంది: డాక్టర్ సుబ్బారావు

**కొత్తగూడెం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** ఇంట్లో మొక్కలు పెంచుకొని ఆరోగ్యాలను కాపాడుకుందామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లో జరిగిన ప్రకృతి - ఆరోగ్య మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నా చిన్నతనంలో, నా తోటి మిత్రులందరూ క్రికెట్ ఆడుతుంటే, మా నాన్న గుంటలు తవ్వుతుంటే, నేను బురద మట్టిలో చేతులు పెట్టి, మట్టి తీస్తూ మొక్కలు నాటుతూ నాకేంటి ఈ కర్మ అనుకునేవాన్ని, కానీ మా నాన్న నాతో ఆ పని ఎందుకు చేయించారో 10 సంవత్సరాల తర్వాత తెలిసింది అన్నారు. చెట్లు నీడనిస్తాయి, అవే చెట్ల మా వీధి వారందరికీ నీడని ఇవ్వడమే కాకుండా, ఊరు ప్రజలందరూ పూజలు చేయడం కూడా మొదలుపెట్టారని కలెక్టర్ తన చిన్ననాటి జ్ఞాపకాలను మహాసభలో గుర్తు చేసుకున్నారు.
మునగ ఆకు కు ఈనాడు ప్రపంచం మొత్తం అమితమైన డిమాండ్ ఉందని, దాన్ని మనమేమో పిచ్చాకులుగా చూస్తున్నామని అన్నారు. మనకున్న మెడిసినల్ ప్లాంట్స్, కూరగాయ మొక్కలు, ఆకుకూరలను అపురూపంగా మనం ఇంటిపట్టును పెంచుకుంటే, పురుగుమందులు లేని ఆహారం తినవచ్చని, తద్వారా ఆరోగ్యం బాగుంటుందని, దానివలన ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చని కలెక్టర్ అన్నారు. అనంతరం కార్యక్రమానికి ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రముఖ ప్రకృతి కవి జయరాజు మాట్లాడుతూ.. గ్రీన్ ప్రపంచాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. మంచి ఆరోగ్యం, ఆనందం కోసం ప్లాస్టిక్ నిర్మూలన చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బయట ఫంక్షన్స్ కు వెళితే నామోషిగా ఫీల్ కాకుండా, ఒక సంచి లో స్టీల్ ప్లేట్ గ్లాసు తీసుకువెళ్తే ప్లాస్టిక్ నిర్మూలన అదే జరుగుతుందని తెలిపారు. అనంతరం మరో ముఖ్య వక్తగా వచ్చిన డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ మొదట మనం మారాలని, మనం మారితే మన ఊరు మారుతుందని దాంతో జిల్లా దేశం ప్రపంచం మారిపోతుందని ఆయన అన్నారు. ఇగోల జోలికి పోకుండా, ఉంటే మార్పు అదే సాధ్యమన్నారు. ఆశ్రమం కో-ఆర్డినేటర్ జి సుగుణా రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ సృజనాత్మకతతో అడవిని నిర్మించిన నిర్మాత దుశర్ల సత్యనారాయణ, డాక్టర్ అనిల్ కుమార్ తంబరేణి, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, రిటైర్డ్ జిఎం



సింగరేణి శనగ వెంకటేశ్వర్లు, ప్రముఖ అనువంశిక వైద్యులు డాక్టర్ లక్ష్మణ స్వామి, ఏజీఎం గోనే శ్రీకాంత్, నేచురోపతి ప్రాక్టీషనర్ టూమట్ల వెంకన్నలు మాట్లాడగా కలెక్టర్ కి మొక్కలు వెంకటయ్య మొక్కను అందించి స్వాగతం పలికారు. కాగా.. జయరాజు రాసిన పచ్చని చెట్టును నేను రా..అనే పాటకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు జరీనా బేగం నిర్వహణలో స్కూలు విద్యార్థినీలు చేసిన నాట్యానికి, జిల్లా కలెక్టర్, వేదిక మీద ఉన్న వక్తలు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తీసుకువచ్చిన నోట్ పుస్తకాలను పిల్లలందరికీ బహుమతిగా అందించి ప్రత్యేకంగా అభినందించారు. ప్రకృతి మహాసభల ముందు ఏర్పాటుచేసిన ఆర్గానిక్ స్టోర్స్ ని, మిల్లెట్స్ స్టోర్ ని, మొక్కల ప్రదర్శనను, స్టేజి మీద మొక్కజొన్న కంకులతో వరి అకుల్తో మొక్కలతో ఏర్పాటు చేసిన విధానాన్ని చూసి నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు.









# ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన





**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 23:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గుర్రాలపాడులో గుర్రాలపాడు నుంచి కోటనారాయణపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, వెంకటగిరిలో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుంచి గుదిమళ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, గుదిమళ్లలో గుదిమళ్ల నుంచి తౌర్రివాగు డొంక వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గుదిమళ్లలో జరుగుతున్న తిరుపతమ్మ తల్లి జాతరకు హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రి పొంగులేటిని ఘనంగా సత్కరించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరులకు ఇంటి స్థలాల మంజూరు చేయాలి

## ధర్నా మద్దతు తెలిపిన: బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ

**కొత్తగూడెం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** పత్రికా విలేకరులు అడుగుతున్న ఇంటి స్థలాల కోరిక న్యాయమైనది గతంలో కొత్తగూడెం పట్టణంలో మాజీమంత్రి వనమా సహకారంతోనే విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించారు. కొత్తగూడెంలో విలేకరుల సోదరులు చేస్తున్న ఉద్యమానికి బిఆర్ఎస్ పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రభుత్వం వెంటనే విలేకరులకు కేటాయించిన ఇంటి స్థలాలను విలేకరులకు మంజూరు చేయాలి లేదంటే విలేకరులతో కలిసి ఉద్యమం ఉధృతం చేస్తామని గంగ హుస్సేన్ బస్తీలో పత్రికా విలేకరుల సోదరులు ఇంటి స్థలాల కోసం చేస్తున్న ఉద్యమానికి ఆదివారం సంపూర్ణ మద్దతు తెలియజేసి,సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్,మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి,మాజీ కౌన్సిలర్లు వేముల ప్రసాద్,అంబుల వేణు, రుక్మేందర్ బండారి,మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకేసు నాయకులు కూసాని వీరభద్రం,పాల్గొన్నారు.





# సీతారామ ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి

- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ జంపాల డిమాండ్

**ఇల్లెందు మార్చి 23 నవభూమి ప్రతినిధి:**–సీతారామా ప్రాజెక్టులో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని వెంటనే న్యాయ విచారణ చేపట్టాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వ సమాజం వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఇల్లందు పట్టణ కేంద్రంలోని కొమరం భీం – అంబేద్కర్ విగ్రహం వద్ద విశ్వ జంపాల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2016లో ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని విశ్వ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజకవర్గాల త్రాగు సాగునీరు కోసం ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మార్చి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చుక్క నీరు ఇవ్వకుండా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని విశ్వ డిమాండ్ చేశారు. సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్థిరికరించడం లేదా రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్యని ఆయన అన్నారు. 2016లో కేసీఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం సంబంధం లేదని విశ్వ ఆరోపించారు. కెసిఆర్ శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు రీ డిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్టులో జరిగిన భారీ



అవినీతి, అక్రమాలకు సంబంధించి ఖమ్మం జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరావు, ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ శాసనసభ్యులు కోరం కనకయ్య, మురళి నాయక్ రామచంద్రనాయక్ లు మాట్లాడకపోవడం పలు అనుమానాలకు, అక్రమాలకు తావిస్తుందన్నారు. 2016లో ప్రతిపాదించి అనుమతించిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 7926.147 కోట్ల రూపాయలు కాగా రీడిజైన్ తర్వాత ఆ వ్యయాన్ని 13,243.50 కోట్ల రూపాయలకు పెంచి మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయం అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని విశ్వ డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గు తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం సాగు తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని విశ్వ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మెంతెన వసంతరావు, ఆదివాసి నాయకులు పూనెం మురళీకృష్ణ, మద్దెల నేతాజీ, ఎమ్మార్పీఎస్ ఇల్లందు మండల నాయకులు ఈదుల ముత్తయ్య, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కోడెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్



**కొత్తగూడెం మార్చి 23 నవభూమి ప్రతినిధి:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు, ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎంపీ రఘురాం రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, టి డి ఐ జి సి చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, నాగ సీతారాములు, ఆళ్ళ మురళి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1000 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ





ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖ సంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.